# Glimpses

***of***

**A One Week Faculty Development Program on “Academic Research Publication”, organized by the department of MBA from 22nd to 27th March, 2021**



## ‘నారాయణ’లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

నెల్లూరు(టౌన్): నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజులుగా అకడమిక్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్స్ అనే అంశంపై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారంతో ముగిసింది. డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అనే అంశంపై చివరి రోజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నారాయణ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడారు. పరిశోధన, మేనేజ్‌మెంట్ విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటే గొప్ప ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, మేనేజ్‌మెంట్ డీన్ ధనుంజయ్, అకడమిక్ డీన్ పెంచలయ్య, కళాశాల రిజిస్ట్రార్ సాంబశివరావు, విభాగాధిపతులు సుధీర్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 28 March 2021
https://epaper.sakshi.com/c/59397869



## ‘నారాయణ’లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), మార్చి 27: నగరంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అకడమిక్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ ఇంజనీర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వారం పాటు జరుగుతుందన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ పరిశోధన, మేనేజ్‌మెంట్ విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం సూర్యనారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ జి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

ఆంధ్రజ్యోతి Sun, 28 March 2021
https://epaper.andhrajyo








